# స్వచ్ఛత హై కార్యక్రమం లో అందరూ పాల్గొనాలి

## లయన్స్ డా.ఎం.కె. మిశ్రో

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట: లక్ష్మీనర్సుపేట ప్రాథమిక పాఠశాల ఆవరణ లో లయన్సు క్లబ్ సర్వీస్ చైర్పర్సన్/ ప్రధానోపాధ్యాయుడు/ దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు/ సీఫ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్/సక్షం జిల్లా కన్వీనర్ లయన్.డా.ఎం.కె.మిశ్రో ఆధ్వర్యం లో స్వచ్ఛత హై కార్యక్రమం నిర్వహించారు.ఈ.సందర్భం గా డా.మిశ్రో మాట్లాడుతూ అందరూ స్వచ్ఛత హై కార్యక్రమం లో పాల్గొని స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు టి.ఉపేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



## పొందూరులో ఆటో బోల్తా...

### - ఆరుగురు ప్రయాణీకులకు గాయాలు

విశాలాంధ్ర-పొందూరు : పట్టణం మేదరవీధి సమీపంలో ఆటో ప్రమా దంలో ఆరుగురు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలలోకి వెళితే నక్కపేట గ్రామానికి చెందిన ఆరుగురు ప్రయాణీకులు గ్రామానికే చెందిన పొగిరి సన్యాసిరావు ఆటోలో చెట్టుపొదిలాం గ్రామంలో పరామర్శకు వెళ్ళారు. పరామర్శ ముగించుకుని తిరిగి గ్రామానికి తిరిగివస్తుండగా పొందూరు పట్టణంలో మేదరవీది సమీపంలో ఎదురుగా ద్విచక్రవాహనం అడ్డుగా రావడంతో ఒక్కసారిగా డ్రైవర్ షడన్బ్రక్ వేయడంతో ఆటో బోల్తా కొట్టింది. కొద్దిదూరం ఈడ్చుకుని వెళ్ళడంతో ఆటోలో ఉన్న వారనాస్తి సంగంకు చేరు విరడంతో విలవిలలాడాడు. ఆటోలో ఉన్న మరో ఐదుగురు మహిళలకు తీవ్రగాయాల య్యాయి. ద్విచక్రవాహనదారుడికి గాయాలవ్వ డంతో పొందూరు ఆసుపత్రికి తరలించారు. గాయాలుపాలైన ఆటో ప్రయాణీకులను 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్సు తరలించారు.

## రాజారావు మాస్టారికి జుట్టు ట్రస్ట్ పురస్కారం

విశాలాంధ్ర -పొందూరు: మన్యం పార్వతీపురం జిల్లా తోటపల్లిలో జుట్టు ట్రస్ట్ ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహిం చిన "మనబడి-మనతోట" (ప్రకృతి గీతాలు) పుస్తకావి ష్కరణ సందర్భంగా ఈ మండలం పొందూరుకు చెందిన జిల్లా శ్రీ కళా వేదిక ప్రధాన కార్యదర్శి వావిలిపల్లి రాజారావు మాస్టారికి సత్కారం జరిగింది. ఈ పుస్తకంలో భాగస్వామ్యం అయినందుకు మాస్టారికి జట్టు ట్రస్ట్ పక్షాన కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి జి.పగడాలమ్మ,జట్టు ట్రస్ట్ డైరెక్టర్ డి.పారినాయుడు, బాల సాహితీవేత్తలు పాల్గొన్నారు.

## చిన్న చేతులు పెద్ద సాయం...

విశాలాంధ్ర -ఆమదాలవలస: రాష్ట్రంలో సంభవించిన వరదల నేపథ్యం లో పట్టణంలోని భవిత స్కూల్ చిన్నారు లు పెద్ద మనసుతో వరద బాధితులకు అందించేందుకు 30 వేల రూపాయలు సేకరించారు. పాఠశాలలో ప్రతి చిన్నారి తమ వంతు సాయం అందించా రు. ఈ మొత్తాన్ని సీఎం సహాయ నిధికి పంపనున్నట్లు కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రావు, డైరెక్టర్ సువ్వారి సునీత వెల్లడించారు. చిన్నారులు బృందంగా ఏర్పడి వారి వారి గ్రామాల్లో వరద బాధితుల సహాయార్థం నిధులు వసూలు చేసి అందరి మన్ననలు పొందా రు. వీరి సేవను గుర్తించి ఎన్నారై (అమెరి కా) శ్రీనివాసరావు జ్యోతిలక్ష్మి లు 101 డాలర్లు అందించారు. కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం వార్షిక తనిఖీ

విశాలాంధ్ర -సంతబొమ్మాళి: శాఖాగ్రంథాలయం సంతబొమ్మాళిలో శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు గురువారం వార్షిక తనిఖీ నిర్వహిం చారు. ఈవార్షికతనిఖీలో పలు రికార్డులను పరిశీలించి, గ్రంథాలయం పనితీరును పరిశీలించిసంతృప్తిని వ్యక్తంచేశారు. దాతలు ఎవరైనాఉంటే బుక్స్ రూపంలో, సహకరించాలని కోరారు. అలాగే బుక్స్ డిపాజిట్ దారులనుపెంచాలని అదేశించారు. ఆయనతో పాటు గ్రంథాలయాధికారి కె.కృష్ణారావు ఉన్నారు.

## జిల్లాస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు ఎస్వీజే విద్యార్థులు

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రంలో గల ఎస్ వి జె విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి టెన్ని కోయిట్ క్రీడలకు ఎంపికైనట్లు ఎస్వీజే విద్యాసంస్థల కరస్పాండెంట్ బివివి ప్రసాద్ రావు తెలిపారు. ఎస్ వి జె విద్యాసంస్థలలో ఆరవ తరగతి చదువుతున్న కే.కృపనంద్, గోనవ ప్రణతి టెన్ని కోయిట్ క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు. పలాస లో జరగబోయే జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ఎస్ వి జె విద్యాసంస్థల కరస్పాండెంట్ బి వి వి ప్రసాద్ రావు, పిఈటి ముకుంద,అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ తాత్కాలిక వాయిదా

### కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఈ నెల సెప్టెంబర్ 20వ తేదీ, శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్న విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమం కొన్ని కారణాల వలన నాలుగవ శుక్రవారం 27వ తేదీన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు వినతుల స్వీకరణ జరుగునని, ఈ తాత్కాలిక వాయిదాను (తేదీ మార్పును) విభిన్న ప్రతిభావంతులు గమనించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు.

## కన్నుల పండువగా వినాయక అనుపు ఉత్సవం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక గూనపాలేం వీధిలో గల మేదరవీధిలో వినాయక చవితి ఉత్సవాలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి గణనాధుని అనుపు కార్యక్రమాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి యువత, మహిళలు, చిన్నారులు డీజే సౌండ్ లో మధ్య నృత్యాలు చేసిన ఘనంగా అనుపు కార్యక్రామాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయిమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓ పత్రికా ప్రతినిధి లైక్వాండో శ్రీను ను కమిటీ యువత అబ్బాస్ టీం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వీరితోపాటు పలువురు యువకులు వీరితోపాటు ఉన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-రణస్థలం: విజయవాడ వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం లో శ్రీకాకుళం జిల్లా వైయస్ఆర్‌సీపీ నేతలతో పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డితో సమావేశమ య్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## అక్రమ నిర్మాణాలు తొలగింపు...

### లంచం డిమాండ్ చేశారని ఆరోపణ...

రెవెన్యూ అధికారులతో వాగ్వివాదం దృశ్యం

విశాలాంధ్ర-టెక్కలి: మండల పరిధిలో ఉన్న తిర్లంగి గ్రామంలో ఆక్రమణలు జరిగాయని ఫిర్యాదుమేరకు మండల రెవెన్యూ తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి తమ సిబ్బందితో గురువారం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అయితే సర్వే నెంబర్ 89/0 లో డ్రైనేజీ పై చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని జెసిబి సహాయంతో తొలగించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో పలువురు గ్రామస్తులు రెవెన్యూ అధికారులతో వాగ్వా దానికి దిగారు. దీనితో ఒక్కసారిగా గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అసలు ముందుగా ఎలాంటి నోటీసులు లేకుండా తొలగింపు చర్యలు ఎలా చేయపడతారని వాపోయారు. కొంత సమయం వాగ్వాదాలు జరిగిన అనంతరం అధికారులు లంచం డిమాండ్ చేశారని నిర్మాణదారుడు ఆరోపణతో మరో కొత్త ట్విస్ట్ నెలకొంది. వారు అధికారులతో మాట్లాడుతూ తాము ఉంటున్న నివాసానికి వన్ టైం సెటిల్మెంట్ (ఓటిఎస్) పట్టా కోసం సచివా లయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి రామ్ కుమార్ రూ.50,000/- లంచం అడిగారని విమల ఆరోపించారు. రెండో (ఓటీఎస్) పట్టాలకు గాను లక్ష రూపాయలు అడిగారని, డబ్బులు ఇవ్వకపోవడంతో తమకు పట్టా ఇవ్వలేదని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోవడంతో తరచూ ఇంటికి వస్తూ ఫోటోలు తీయా లంటూ ఇబ్బందులు పెట్టారని అధికారులకు తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు.

## ముప్పై శాతం ఐఆర్ ప్రకటించాలి

### ఎస్టీయు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గురుగుబెల్లి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉద్యోగులకు న్యాయ పరంగా రావలిసిన వేలకోట్లుబకాయిలు పై ప్రభుత్వం మౌనం వహించటం సరికాదని, గత ప్రభుత్వం ఉద్యోగులకు 21,980 కోట్లు రూపాయలు బకాయిలు పెట్టినట్లు ముఖ్యమంత్రి శాసనసభలో ఇచ్చినప్పటికీ వాటి విడుద లపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం తగదని ఎస్ టి యు జిల్లా అసోసియే షన్ అధ్యక్షులు గురుగు బెల్లి రమణ ఉన్నారు. మండల పరిషత్ శిరసువాడ పాఠశాల లో ఉపాధ్యాయులతో చర్చించి మాట్లాడారు. పదకొండువ వేతనసవరణ గత సంవత్సరం జూలైనెలకి పూర్తి అయి నప్పటికీ ఇంతవరకూ పన్నెండవ వేతన సవరణ ఊసే లేదని అన్నారు. ఐఆర్ ప్రకటన చేయలేదని ఉద్యోగులకు పెద్ద ఎత్తున హామీలనిచ్చి అధికారంలోకి వచ్చి వందరోజులు గడిచినా ఇంతవర కూ ఉపాధ్యాయులతో ఇంతవరకూ కనీ సం సమావేశం కూడా ఏర్పాటు చేయలే దని ఇది ఎంత వరకూ సమంజసం అని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపా ధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వ హించి న్యాయమైన డిమాండ్లను పరిష్క రించేందుకు ముందుకు రావాలని 30% ఐఆర్ ప్రకటన చేయాలని, నెలవారీ పదో న్నతలను చేపట్టాలని, పురపాలక పాఠ శాలలో పదోన్నతులు,బదిలీలు చేపట్టా లని ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టుగా ఉన్న 117ఉత్తర్వులు జీపిఎస్ తక్షణమే రద్దు చేయాలని తీర్మానించారు.

## ఇది మంచి ప్రభుత్వం...

### - వంద రోజుల్లోనే రాష్ట్రం అభివృద్ధిపథంలో

### - ఎమ్మెల్యే బెందాలం అశోక్

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా మన ప్రభుత్వం అనే కార్యక్రమం ను ఏర్పాటు జరిగిందని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బెందాలం అశోక్ అన్నారు. ఈ మేరకు గురువారం రాజపురంలో ఎమ్మెల్యే బెందాలం అశోక్. మీడియా తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా మన ప్రభుత్వం అనే కార్యక్రమం ఏర్పాటు జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్ఛాపురం నియోజకవర్గం పై ఉన్న అభిమానంతో ఈ నియోజకవర్గాన్ని ఎంచుకోవడం జరిగిందని తెలి పారు. ఈ సందర్భంగా కవిటి మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మండలంలోని రాజపురం గ్రామంలో మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ పాలన ఎన్డీఏ ప్రభుత్వ పాలన ప్రజలకు వివరిం చాల్సిన బాధ్యత ప్రస్తుత పాలక ప్రభుత్వంపై ఉందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చెన్నాభిన్నం అయి అప్పుల ఊబిలో దించి ప్రజలను మోసం చేసిన పరిస్థితి మన అందరం గత ప్రభుత్వంలో చూసామని అన్నారు.కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా కూటమి నాయకులు మన ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మన ప్రభుత్వం కార్యక్రమం అంటే ఒక గ్రామానికి సంబంధించిన గ్రామసభ మాత్రమే అని ఆ గ్రామంలో ప్రజలు పడే కష్టాలు ఈ 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించేందుకే మన ప్రభుత్వం కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుడు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మండల స్థాయి ఖోఖో పోటీలు

విశాలాంధ్ర-టెక్కలి: మండల స్థాయి ఖోఖో, టేనికోట్,గ్రిక్స్, ఎస్జిఎఫ్ ఎంపికలు గురువారం పోలవరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ డిఈఓ విలియమ్స్, సర్పంచ్ బాలకృష్ణ, మండల విద్యాశాఖ అధికారి డి తులసీరావు, డి చిన్నారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. మండల స్థాయిలో అత్యున్నత ప్రతిభ చూపితే జిల్లా, రాష్ట్రస్థాయి వరకు వెళ్తారని క్రీడాకారులకు తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బి నారాయణరావు మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించిన ఖోఖో పోటీలలో అండర్ 14 బాలురు జడ్పీహెచ్ఎస్ పోలవరం ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ చాకిపల్లి కైవసం చేసుకున్నాయి. అండర్ 17 జడ్పీహెచ్ఎస్ నర్సింగ్ పల్లి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ చాకుపల్లి కైవసం చేసుకున్నాయి. అండర్ 17 బాలికలు జడ్పీహెచ్ఎస్ నర్సింగ్పల్లి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జడ్పీహెచ్ఎస్ తలగం ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. అండర్ 14 బాలికలు జడ్పీహెచ్ఎస్ పోలవరం ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జడ్పిహెచ్ఎస్ లంగాలవలస ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి.టేనికోట్ పోటీలలో అండర్ 17 బాలురు జడ్.పి .హెచ్.ఎస్ పోలవరం ప్రథమ స్థానం కైవేసం చేసుకోగా, జడ్పీహెచ్ ఎస్ చాకుపల్లి ద్వితీయ స్థానం కైవసం చేసేసు కున్నాయి. అండర్ 14 బాలురు జడ్పీహెచ్ఎస్ చాకుపల్లి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జడ్పీహెచ్ఎస్ బూరగం ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. అండర్ 14 బాలికలు జడ్పీహెచ్ఎస్ ఆకువల్లి ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జడ్పీహెచ్ఎస్ బాలికలో పాఠశాల టెక్కలి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి. అనంతరం అండర్ 14, 17 విభాగాల బాలురు, బాలికల, ఎఫ్ జి ఎఫ్ వారిగా టీం ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ కేకే రామిరెడ్డి, కే రఘునాథరావు, ఆదిశేషు, సూర్యకాంతం, జగ్గమ్మ, లక్ష్మణరావు, వెంకటరమణ, రీతి సోనా, ఢిల్లేశ్వరి, దివ్యవాణి, అలివేణి, శ్యామల రావు, నీలకంఠేశ్వరరావు, నేలయ్య, జగదీష్, రమేష్, ఇంద్రాణి, గిరిబాబు, శ్యాము, మీనాక్షి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కుమార్ నాయక్ కు'ఎక్సలెన్స్'24 జాతీయ అవార్డు

విశాలాంధ్ర -పలాస: స్వచ్ఛంద సేవా సంస్థలు, కళావేదికలు ,ఉద్యోగ సంఘాలు, సాహితీ సంస్థలు, సినిమా సంఘాలు వంటి జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ, జిల్లా ,గ్రామీణ స్థాయిలో 60 సంఘాల్లో ఉంటూ విశేష సేవలు అందిస్తున్నందుకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతులమీదుగా ఆయన నివాసం హైదరాబాదులో గురువారం ఎక్సలెన్స్ 24 అవార్డును డాక్టర్ కుమార్ నాయక్ అందుకున్నారు. ఒక వ్యక్తి ఇన్ని సంఘాల్లో వివిధ హోదాల్లో ఉంటూ నిత్యం సేవలందిస్తూ ముందుకుసాగడం ప్రశంసనీయమని గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారని నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిలంత్రోఫిక్ సొసైటీ జాతీయ అధ్యక్షులు అద్దంకి రాజా, బి.జె.పి. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేష సాయి తదితరులు పాల్గొన్నారు. జనవరి 2024న రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో సేవలు అందించినందుకు గాను నాగాలాండ్ గవర్నర్ గణేషన్ చేతుల మీదుగా 'ప్రశంసా పత్రం' గతంలో అందుకున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ పనిచేసిన అనిల్ చంద్ర పునేఠా,ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగో చే ఈ అవార్డులు అందుకున్న ఘనత డాక్టర్ .కుమార్ నాయక్ దక్కింది. ఎక్సెంట్ అవార్డు రావడం పట్ల కవి రచయిత తెప్పల కృష్ణమూర్తి, బెండి కాళిదాసు, శివజ్యోతి, అంకుల్ రాజారావు తదితరులు హర్షం తెలిపారు.

## బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర -టెక్కలి: భారత్ జాతీయ కాంగ్రెస్ నేత పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, బెదిరింపులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. స్థానిక ఇంద్రమ్మ కూడలి వద్ద గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి మాట్లాడుతూ ఢిల్లీకి చెందిన బిజెపి నాయకులు త్రివేంద్ర సింగ్ రాహుల్ గాంధీని హెచ్చరించడం, రాహుల్ గాంధీ నాలిక కోసి తెచ్చిన వారికి 11 లక్షల బహుమతిగా ఇస్తానని ప్రకటించడం సరికాదని అన్నారు. శ్రీకాకుళం పట్టణంలో రాహుల్ గాంధీ చిత్రపటాన్ని కాలితో తన్నుతూ నిరసన తెలియజేయడం ఉన్మాదుల చర్యగా ఆమె అభివర్ణించారు. ఇటువంటి ఉన్మాదాన్ని తక్షణం నిరోధించాలని ఆమె డిమాండ్ చేశారు. తక్షణం దోషులను అదుపులోకి తీసుకొని కేసుల నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక డిఎస్పి కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, హలో నియోజకవర్గ ఇన్చార్జీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-పలాస: పలాస మొగిలిపాడు జాతీయ రహ దారి వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విఆర్ఎల్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేస్తున్న సందీప్ కుమార్(40) మృతిచెందారు. మొగిలిపాడు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆయన మృతిచెందాడు. హిమాచల్ ప్రదేశ్ కు చెందిన మృతుడు విఆర్ఎల్ ట్రాన్స్ పోర్ట్ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. జీడిపప్పును రవాణా చేయడానికి వచ్చి బుధవారం రాత్రి మొగిలిపాడు వద్ద తన వాహనంను నిలిపి బహిర్భుమికి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఇదే కంపెనీలో పని చేస్తున్న మంజీ దర్శింగ్ అనే డ్రైవర్ ప్రమాద విషయాన్ని గుర్తించి తీవ్ర గాయాలతో ఉన్న ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకపోయింది. కాశీబుగ్గ సీఐ మోహన్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించి సంబంధిత కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## స్వయం ఉపాధి శిక్షణలో ప్రవేశాలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలో వచ్చే నెల 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఎలక్ట్రికల్ వైర్ ఫైరింగ్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు శిక్షణా సంస్థ డైరెక్టర్ కల్లూరి శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తెలుపు రంగు రేషన్ కార్డు కలిగి ఉండి 19-45 వయసు గల గ్రామీణ ప్రాంత యువకులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. నెల రోజుల పాటు ఇచ్చే ఈ శిక్షణలో ఉచిత భోజన, వసతి కల్పిస్తామన్నారు. శిక్షణ పూరి చేసిన యువకులు ఉపాధి కల్పన కోసం బ్యాంకు రుణం మంజూరుచేసేలా చూస్తామన్నారు. అదనపు వివరాలకు ఫోన్ నెం బర్లు 95534 10809, 7702180537కు సంప్రదించాలన్నారు.

# స్టూడెంట్ కిట్ పంపిణీ ఖర్చు గోల్‌మాల్...!

## పాఠ్య పుస్తకాలు ప్యాక్ "కింగ్"

విశాలాంధ్ర-ఆమదాలవలస: నాణ్యమైన నైతిక విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్య లు చేపట్టింది. అందులో భాగంగానే పాఠశాల ఆరంభం నాటికే విద్య కానుక పేరును ఓటమి ప్రభుత్వం స్టూడెంట్ కిట్ పేరిట విద్యార్థులకు పుస్తకాలు నోట్ పుస్తకాలు అందించారు. స్టూడెంట్ టికెట్ పంపిణీ కార్మికులకు అధికారులు మొండిచేయి చూపించారు. వాహనాల్లో లోడ్ చేసేందుకు పుస్తకాలు మోసే కూలీలకు కూడా కనీసం రోజుకు వంద రూపాయలు కూలి దక్కలేదన్న విమర్శలు ఉన్నాయి. పాఠశాలల వారీగా మాధ్యమాలు వారిగా పాఠ్య పుస్తకాలను నోట్ పుస్తకాలను ప్యాకింగ్ చేసి ఆయా పాఠశాలకు అందించేందుకు లైనప్ చేసిన వారికి కూడా కూలి ఖర్చులు ఇవ్వలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమదాలవలస మండలంలో 99పాఠశాలలకు గాను, నియోజకవర్గంలో ని ఆరు జూనియర్ కళాశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించేందుకు ప్రభుత్వం వాహన చార్జీలు ప్యాకింగ్ చార్జీలు కళాసి చార్జీలు మొత్తం లక్ష 13 వేల రూపాయల వరకు మండల విద్యాశాఖ అధికారి ఖాతాలు వేశారు. ఆ నిధులు అటు నుంచి అటుగానే మా యమైనట్లు తెలిసింది. 5240 కిట్లకు గాను 59 వేల 30 రూపాయలను అందిం చాల్సి ఉంది. పాఠశాల వారీగా పుస్తకాల ప్యా కింగ్ ఖర్చులు కొందరు కింగ్ మేకర్ మింగేశారు అన్న విమర్శ వినిపిస్తుంది. పైసలు పంపిణీలో అంతాకింగ్ లేనని బాధితులు వాపోతున్నారు. ప్యాకింగ్ చార్జీలు 15,840, కళాశీలకు 45,840 మొత్తాలను అందించేందుకు ప్రభుత్వం నిర్దేశిత ఆదేశాలు అందించింది. సిఆర్ఎంటి లు ఏడుగురు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ ఒకరు ఆపరేటర్ ఒకరు మెసెంజర్ అసిస్టెంట్ ఐఇ కోఆర్డి నేటర్లు ఇద్దరూ మోటివేటర్స్ 12 మంది ఇలా మొత్తం 24 మంది ఈ పుస్తకాలు పంపిణీలో నిరంతరం శ్రమించారు. వీరికి కనీసం రూపాయి కూడా అందించకుండానే ఎక్విటేషన్, యుటిలై జేషన్ సర్టి ఫికెట్లు విద్యాశాఖ అధికారులు తయారు చేసినట్లు తెలిసింది. ఈ మొత్తం ఉన్నతాధికారులు దర్యాప్తు నిర్వహిస్తే గోల్మాల్ అయినది ఎంత అనేది నిర్ధారణ అవుతుంది. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఇంగ్లీ ష్ తోపాటు తెలుగు ను కూడా బోధించాలని ఎన్నికల ముందు పోరాటాలు చేశా రు. ప్రస్తుతం ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో విద్యాశాఖలో కొంత అల జడి ప్రారంభమైంది. మూడు నెలలు కావస్తున్నప్పటికీ పుస్త కాల పంపిణీలో అయినా రవాణా చార్జీలు ప్యాకింగ్ చార్జీలు మోతకూలి వంటివి కార్మికులకు అందించ కుండా స్థానిక విద్యాశాఖ అధికారి వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పుస్తకాల రవాణా చార్జీలు రెండు రోజులు నాలుగు ఆటోలకు 12 వేల రూపాయలు అందించినట్లు తెలిసింది. మిగిలిన వాటిని తన సొంత పాల వ్యాన్ లో తరలించినట్లు, మిగిలిన మొత్తాన్ని ఆ పాల వ్యాను వారికి అందించినట్లు రికార్డులు నమో దు చేసుకున్నారు. సీఆర్పీలు మోటివేటర్లకి అందించాల్సిన వాటికి సంబంధించి ఎక్విటెన్స్ తోపాటు యుసి సబ్మిట్ చేసినట్లు తెలిసింది. మండలం 99 పాఠశా లలు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అటు సర్వశిక్ష అభియాన్ తో పాటు ఇటు మండల విద్యాశాఖ అధికారులు దూరాన్ని నమోదు చేశారు. అందుకు తగినట్లే లక్ష 13 వేల రూపాయలు వారి ఖాతాలో జమయ్యాయి. ఇప్పటికీ 45 వేల ఎనిమిది వందల నలభై రూపాయలు లెక్క తప్పినట్లు తెలుస్తోంది. విద్యార్థులకు బోధించడంలో ఉత్తములైన బోధ కులకు ఈ లెక్కల స్థితి ఏమిటో అర్థం కావడం లేదు. ఏది ఏమైనప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయమై సమగ్ర విచారణ జరిపించాల్సి ఉంది. కాంప్లెక్స్ కేంద్రాల నుంచి పాఠశాలలకు తరలివెళ్లేందుకు గాను ప్రభుత్వం కొంత మొత్తాల ను విద్యాశాఖ అధికారి ఖాతాలో జమచేశారు.

వీటిని సర్వశిక్ష అభియాన్ నేతృత్వంలో అందించారు. ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూ ర్వక ఉత్తర్వుల మేరకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే ఏడాది కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. ఎందుకు తగ్గిన అంచనాలను అధికారులు జిల్లా మేనేజర్ కు అందించారు. ఇదిలా ఉండగా రెండో విడత 99 పాఠశాలలకు వచ్చిన పాఠ్య పుస్తకాలను ఆయా పాఠశాల ఉపాధ్యాయులు లేదా విద్యా కమిటీ ఆధ్వర్యంలో అందిం చారు. ఇదేమని ప్రశ్నించిన వారికి ప్రభుత్వం నుంచి నిధులువస్తే మీ పాఠశాల ఖాతాలకు వేస్తామని ఎంఈఓ చెప్పడం గమనార్హం. విద్యార్థులకు ప్రభుత్వం అందించే విద్యా కానుక ఖర్చులలో చిలక్కొట్టుడులపై ఎంఈఓ 2 టింగరాజు ను వివరణ కోరగా రెండో విడత వచ్చిన వాటికి ప్రభుత్వం నుంచి నిధులు రాలే దని అందు కోసమే వాటిని విద్యా కమిటీ ద్వారా కానీ ఆయా పాఠశాల ఉపాధ్యా యుల ద్వారా కానీ పుస్తకాల పంపిణీ చేశామని ఒప్పు కు న్నారు. ఇప్పటికే వచ్చిన నిధులతో రవాణా చార్జీలు కళా సిలకు అందించ మని అప్పటికే తన చేతి లో పదివేల రూపాయలు ఖర్చు చేయవ లసి వచ్చిం దని వివరించారు. నిధులు వచ్చిన వెం టనే వారి ఖాతాలకు జమ చేస్తామని రాజు తెలిపారు.45 840, రూపాయలు విద్యా కానుక ఖర్చులు నిధులు రావలసి ఉందని చెప్పటం విశేషం.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని డి.మత్స్యలేశం జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడల్లో చురుకుగా ఉన్న విద్యార్థులకు క్రీడాదుస్తులను పేరెంట్స్ కవి టీ చైర్మన్, గ్రామ యువకులు గురువారం వితరణ అందజేశారు. 25 మంది క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.త్రినాధరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రవ ంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ సురేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు సీహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాన్సర్ బాధితునికి అండగానిలిచిన లయన్ డాక్టర్ పైడి సింధూర

- అత్యవసర పరిస్థితిలో ఇంజెక్షన్ ఎక్కించినవైనం
- హేమంత్‌కు అండగా ఉంటామని కితాబు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : సేవలకు దనం అవసరంలేదని, తమ అమూల్యమైన సమయాన్ని కేటాయిస్తే చాలని ప్రముఖ వైద్యులు, లైన్స్ క్లబ్ సెంట్రల్ సెక్రటరీ డా. సింధూర గురువారం అన్నారు. మండలపరిధి అంపోలుకు చెందిన ఉట్ల హేమంత్ కుమార్ గత కొంత కాలంగా కాన్సర్ తో పోరాటం చేస్తున్న విషయం విదితమే. గురువారం అత్యవసర పరిస్థితిలో ఒక ఇంజక్షన్ ఎక్కించాల్సి ఉందని హేమంత్ తెలపగా, సింధూర హాస్పిటల్ మా పర్యవేక్షణలో అందించామని, హేమంత్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ తరుపున, సింధూర హాస్పిటల్ తరుపున అండగాఉంటామన్నారు. హేమంత్ అనారోగ్య కారణంగా, కుటుంబపోషణ కూడా కష్టతరమైందని, సహాయం చేయాలనుకునేవారు గాని, ప్రముఖులు గాని, స్వచ్ఛంద సంస్థ సభ్యులు గాని ముందుకు వచ్చి హేమంత్ కుటుంబాన్ని ఆదుకుంటే, అతని జీవితంలో ఆనంద వెలుగులు చూడవచ్చన్నారు. ఇడివరకు సాయమందించిన వారికి లైన్స్ క్లబ్ సెంట్రల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హేమంత్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి సాయం చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలని, ఈ రోజు మాకు సహకరించిన డా. పైడి. సింధూర కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సెక్రటరీ, సిందూర హాస్పిటల్ వైద్యులు డా.పైడి సింధూర, మార్కెటింగ్ ఛైర్పర్సన్ ఉర్లం శివతేజ, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ఉమా శంకర్ , సింధూర హాస్పిటల్ టెక్నీషియన్స్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తక్కువ రోజుల్లో ఎక్కువ ఫలితాలతో కూటమి నేతలు

విశాలాంధ్ర-రణస్థలం : మండల కేంద్రంలో విలేఖరులతో టీడిపి రజక సాధికారిక విజయ నగరం పార్లమెంటరీ కన్వీనర్ గురజాపు రాము మాట్లాడుతూ తక్కువ రోజుల్లో ఎక్కువ ఫలితాలతో కూటమి నేతలు, సూపర్ సెంచరీ చేశారని 100 రోజుల 1000 రకాలుగా అందరికీ అండగా నిలుస్తున్నారని వరద భీభత్సలు, వైసిపి ఫేక్ ప్రచారాలతో యుద్ధం చేస్తూ ఎదురొడ్డి పోరాడి కూటమి ప్రభుత్వం, పార్టీ లు (తెలుగుదేశం,జనసేన,బీజేపీ) వండర్ ఫుల్ విజయాలు సాధించాయని టీడీపీ రజక సాధికారిక విజయనగరం పార్లమెంటరీ కన్వీనర్ గురజాపు రాము తెలిపారు. సూపర్ 6హామీలలో భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్స్ హామీని రాబోయే దీపావళి పండగ నుంచి అమలు చేస్తున్నందుకు కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి రాము కృతజ్ఞతలు తెలిపారు.

## బోధనలో నైపుణ్యం అవసరం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఉపాధ్యాయులు బోధనలో నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులకు అర్థమైన రీతిలో బోధన కొనసాగించాలనీ మండల విద్యాశాఖ అధికారి రారు పున్నయ్య అన్నారు. మంగళవారం ఎచ్చెర్ల పోలీస్ క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీచ్ టూల్ అనే ప్రోగ్రాంను వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ ఎమోషన్స్ ను కంట్రోల్లో ఉంచుకొని ముందుకు సాగాలన్నారు కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ బి. శ్రీరాములు రిసోర్స్ పర్సన్ బలివాడ ధనుంజయ్ బెజ్జిపురం యూత్ క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 11 గంటల వరకు హాజరుకాని సిబ్బంది



విశాలాంధ్ర-పొందూరు : సచివాలయాలలో సిబ్బందిపై పిర్యాదులు వస్తున్నా వారిలో చలనం రావడం లేదు. అధికారులతో పాటు ఇటీవల ఆముదాలవలస మండలంలో సచివాలయంను ఎంఎల్ఏ కూన రవికుమార్ ఆకస్మిక తనికీలో సమయానికి సిబ్బంది రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా రవికుమార్ ఆదేశాలతో షోకాజ్లు ఇచ్చారు.. ఇంత జరుగుతున్నా సచివాలయ సిబ్బందిలో భయం లేకుండా పోయింది. మండలం కనిమెట్ట గ్రామ సచివాలయానికి గురువారం ఉదయం 11 గంటల వరకు సిబ్బంది హాజరురాకపోవడంపై గ్రామస్తులు అధికారులకు, మీడియాకు పిర్యాదు చేస్తారు. 11.15 నిముషాలకు వీఆర్ఏతో పాటు కేవలం ఇద్దరు సిబ్బంది మాత్రమే హాజరయ్యారు.సచివాలయ కార్యదర్శి గోకర్ల పల్లి ఇన్చార్జి కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తుండడంతో గోకర్ణపల్లి హాజర య్యారు. దీంతో కార్యాలయానికి ఎవరు హాజరయ్యారనేది తనకు సమాచారం లేదని రాజీవ్ తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయానికి హాజరుకాకపోవడంపై ఎంపీడీవో హరిహరరావు వద్ద ప్రశ్నించగా విచారణ జరిపి సిబ్బందికి షోకాజ్నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు.

## యాప్ లో వివరాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలి

విశాలాంధ్ర -ఎచ్చెర్ల: అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న సరుకుల వివరాలను కార్యకర్తలు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఎచ్చెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో డోల పాపినాయుడు అన్నారు. ఎచ్చెర్లలోని మహిళా ప్రాంగణంలో ఎచ్చెర్ల, జి.సిగడాం మండలాల అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలతో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంగన్వాడీలకు సరఫరా చేస్తున్న బియ్యం, కందిపప్పు, వంటనూనె, పాలు, గుడ్లు, అటుకుల్లు, బెల్లం, బాలామృతం తదితర సరుకుల వివరాలను బాలసంజీవని, పోషణ ట్రాకర్ ట్రై యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. బరువు తక్కువ గల పిల్లలను శ్రీకాకుళంలోని ఎన్ఆర్సీ కేంద్రానికి పంపిం చాలన్నారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు శరణ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పలాస : మండలం మామిడిపల్లి 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలపై వేలాడుతున్న చెట్ల కొమ్మలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని దీని వలన కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని పలాస డివిజన్ ఈఈ(ఆపరేషన్) పి యోగేశ్వరరావు గురువారం ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు బొడ్డపాడు కాలనీ. మామిడిపల్లి, మర్రిపాడు గ్రామాల్లో విధ్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఈఈ పేర్కొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-సంతబొమ్మాలి : సంతబొమ్మాలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు,క్విజ్ పోటీల్లో బహుమతులు పొందడంతో, ప్రధానోపాధ్యాయులు బరాటంకామరాజు, ఉపాధ్యాయులు అభినందించారు. వడ్డివాడ గ్రామంలో వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో,సంతబొమ్మాలి ప్రభుత్వపాఠశాలచెందిన విద్యార్థులకు తృతీయస్థానం లభించటంతో, 3000 రూపాయలతో పాటు బహుమతులు పొందారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈమేరకు విద్యార్థులకు, విద్యార్థులు తల్లిదండ్రులకు, తనతో పాటు ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ అభినందించినట్లు తెలిపారు.

## సమస్యలను పరిష్కరించండంటూ వినతి

విశాలాంధ్ర-టెక్కలి: పంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని జి రవికుమార్ కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై గురువారం పంచాయతీ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. గత ఆరు నెలలుగా స్థానిక నవీన్ నగర్ వీధిలో విద్యుత్ లైట్లు వెలగడం లేదని, ఇందిరమ్మ కూడాలి వెనుక నుంచి మదర్తెరిసా కాలేజ్ కి వెళ్లే రహదారిలో నీరు నిల్వ ఉంటుందని, వీధి కుక్కలు గుంపు గుంపులుగా తిరిగి స్థానిక ప్రజలకు భయాందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. వీటి వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలా పంచాయతీలో ఉన్న సమస్యలను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## చెరువులను మినీ రిజర్వాయర్లుగా అభివృద్ధి చేయాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధుల డిమాండ్

విశాలాంధ్ర-పలాస : జిల్లాలోని చెరువులను మినీ రిజర్వాయర్లుగా అభివృద్ధి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీన ఢిల్లీరావు, సంఘం న్యాయ సలహాదారు మరియు ఉత్తరాంధ్ర జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షులు, చౌదరి లక్ష్మణరావు, సంఘం ప్రతినిధి, ధర్మాన వెంకట రమణ, మహిళా విభాగం అధ్యక్షురాలు, బద్రి సీతమ్మ, సంఘం సభ్యులు, కాళ్ల తిరుమల రావు, తలగాన గంగయ్యలు డిమాండ్ చేశారు. గురువారం పలాసలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారీ సాగునీటి ప్రాజెక్టులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవని, వివాదాలు కూడా తలెత్తే అవకాశాలు ఉన్నాయన్నారు. భారీ ప్రాజెక్టులు నిర్వహణ కూడా కష్టతరం అన్నారు. జిల్లా భౌగోళిక, నైసర్గిక స్వరూపం భారీ సాగునీటి ప్రాజెక్టులకు అనుకూలం కాదని గతంలో ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారని వారు గుర్తు చేశారు. వంశధార, ఆఫ్ షోర్ వంటి భారీ ప్రాజెక్టులు నేటికీ పూర్తి చేయలేకపోయిన విషయాన్ని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. చెరువులను మినీ రిజర్వాయర్లుగా అభివృద్ధి చేస్తే వరదల నివారణ సాధ్యం అవుతుందని, రైతుల పంట పొలాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు

విశాలాంధ్ర-కవిటి : పౌష్టికాహార తీసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓ రమేష్ అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని కవిటి పంచాయతీ పరిధిలో అన్ని అంగన్వాడి కేంద్రాలు కవిటి అంగన్వాడి కేంద్రం 4 లో పౌష్టికాహార పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు,ఖర్చు తక్కువ కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం ఎంత ఉపయోగమో తెలియజేసారు. పౌష్టికాహారం తీసుకునే గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియజేశారు.గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరంగి మధు,బెందాళం తిరుమల కుమార్,కోళ్ల ముకుందరావు,భావన రవి,పోల్లాయి షణ్ముఖ రావు,ఎం ఎల్ హెచ్ ఓ దేవి,18 అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు,గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి చిన్నారులు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గోశాల నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇటీవలే 14వ తేదీన టెక్కలిలో పర్యటించిన విషయం అందరికీ తెలిసినదే. అయితే రోడ్లపై తిరుగుతున్న గోవులు సంచారాన్ని అరికట్టేందుకు గోవుల సంరక్షణశాలను పది రోజుల్లో ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించడంతో గురువారం స్థానిక వంశిధార కాలనీ సమీపంలో నిర్మాణానికి పశుసంవర్ధక శాఖ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.మురళీధర్, టెక్కలి డివిజన్ అధికారి డా. జయరాజ్, ఎంపీడీవో లక్ష్మీబాయి, ఈవోపీఆర్డి మల్లేశ్వరరావు, ఏపీవో ప్రసాద్, టిడిపి టౌన్ అధ్యక్షుడు లవకుమార్, ఈవో జగన్నాథం ఉన్నారు.

## వాకర్స్‌పై గుర్తు తెలియని వ్యక్తులు హల్ చల్...

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస నుండి హిరమండలం వైపు వెళ్ళుచున్న వాకర్స్ పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు వెనక నుండి వచ్చి తలమీద కొట్టుకుంటూ వెళ్లి పోయారని వాకర్స్ ఆరోపించారు. గురువారం వేకువజామున వాకింగ్ కు వెళ్ళుచున్న వాకర్స్ పై రెండు బైకులు మీద గుర్తు తెలియని వ్యక్తులు ఆమదాలవలస నుండి సరుబుజ్జిలి వైపు వెళుతు, వాకర్స్ పై వెనక నుండి తలమీద కొట్టుకుంటూ పోయారని బాధితులు ఆరోపించారు. రెండు బైకులు పై ఐదుగురు వ్యక్తులు వచ్చి వెనకనుంచి చాలామందికి కొట్టు కుంటూ వెళ్లారని బాధితులు ఆరోపించారు. వెనక నుండి కొట్టడం వల్ల బాధితులు రోడ్డు మీద పడి తెరుకునేసరికి ఎవరు కొడుతున్నారో ఎందుకు కొడుతున్నారొ తెలియని పరిస్థితి వచ్చిందని ఆవే దన వ్యక్తం చేశారు. అదే రోడ్లో వెళుతున్న ఆర్ఆర్ కాలనీకి చెందిన వ్యక్తికి వెనక నుండి కొట్టారని, అలాగే కె.వి.రమణ మూర్తి అనే వ్యక్తికి శ్రీ వాణి స్కూల్ దారి లో తల మీద కొట్టి వెళ్ళిపోయారని, అ లాగే రాధాకృష్ణ పురం గ్రామం సమీపం లో మెట్ట త్రినాధ రావు కు కొట్టి బైక్ మీద ఐదుగురు వ్యక్తులు పారిపోయారని బాధితులు ఆరోపించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఆమదాలవలస నుండి వచ్చారని సమీపంలో ఉన్న సిసి కెమెరా లను పరిశీలిస్తే ఆ వ్యక్తులు ఎవరు అనేది బయటపడతారని వెంటనే వారిని గుర్తిం చి మాకు న్యాయం చేయాలని బాధితు లు కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్సై కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని, ఫిర్యాదు ఇవ్వనున్నట్లు బాధితులు తెలి పారు. ఆముదాల వలస పోలీసులు దృష్టి సారిస్తే బాధితులను గుర్తించవచ్చ ని వాకర్స్ భావిస్తున్నారు.

## శాఖా గ్రంధాలయంలో వార్షిక తనిఖీలు

విశాలాంధ్ర-టెక్కలి: స్థానిక గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్ రాజు వార్షిక తనిఖీలను గురువారం నిర్వహించారు. గ్రంథాలయానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి ఆయన సంతృప్తి వ్యక్తం చేసారు.అనంతరం శ్రీగురురాఘుం కేంద్ర ఇన్సిట్యూట్ నంద్యాల వారు గ్రంథాలయాలకు అందించిన పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాఖగ్రంథాలయం ను పాఠకులు చక్కగా వినియోగించు కుంటున్నారని అన్నారు. గ్రంథాలయాలకు రావల్సిన సెస్ నిధులను చెల్లించే విషయంలో పంచాయతీ యంత్రాంగం చొరవ చూపాలన్నారు. ఈ తనిఖీలలో గ్రంథాలయాధికారిణి బి.రూపవతి, గ్రంథాలయ సహాయకులు అమ్మనమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

## పొందూరులో యూనియన్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర-పొందూరు : మండల కేంద్రం పొందూరులో సనపల తిరుపతిరావు కాం ప్లెక్స లో యూనియన్ బ్యాంకు నూతన శాఖను విశాఖపట్టణం జోనల్ హెడ్ షాలినీ మీనన్ గురువారం ప్రారంభించారు. బ్యాంకు సేవలను విస్తృతపరచడంలో బాగంగా జిల్లాలో రెండు శాఖలను ప్రారంభించడం జరిగిందని షాలినీ మీనన్ తెలిపారు. యూనియన్ బ్యాంకు శాఖ ద్వారా ఖాతాదారులకు మెరు గైన సేవలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు, వాండ్రంగి సర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపీటీసీలు బూరాడ రమణ. కె.సాయి కుమార్, జేవీఆర్, బాడాన శేషాగిరి నాయుడు, ఏపీఎం జి. శ్యామలరావు, డి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల వేగుచుక్క సీతారాం ఏచూరి

విశాలాంధ్ర-పొందూరు : పోరాటాలకు వుగుచుక్క సీతారాం ఏచూరి అని సీఐటీయు జిల్లా అద్యక్షులు సీహెచ్ అప్పలనాయుడు అన్నారు. మండలం వావిలపల్లిపేట కూడలి లోని రాజ్యలక్ష్మి స్థంబాల ప్యాక్టరీలో కార్మికులు, వీఆర్ఎలు సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి కార్మికలోకానికి అందించిన సేవలు, కార్మికుల కోసం సాగించిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఎల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి టి.త్రినాధ. కార్మికనాయకులు పి.అపలనాయడు. కె. గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పొందూరులో పలుచోట్ల అన్నదానం

విశాలాంధ్ర-పొందూరు: మండల కేంద్రం పొందూరులో వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం కస్పా వీధి2, రామ్మోహన్ నగర్ కాలనీ, రామ్ భజన వీధి, బ్రాహ్మణ అగ్రహారం వీధుల్లోభారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పొందూరు పరిసర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. పోటా పోటీగా అన్న ప్రసాదం స్వీకరించాలంటూ ఆయా ప్రాంతాల వినాయక కమిటీ సభ్యులు పురవీధుల్లో మైక్ ప్రచారాన్ని నిర్వహించారు. రుచికరమైన వంటకాలు తయారు చేయడంతో దైవప్రసాధానికి భక్తులు రద్దీ పెరిగింది. భక్తులు భక్తాగేశ్వరులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న మీదట అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా పలుచోట్ల లడ్డు వేలం పాట నిర్వాహించారు. వాడవాడల్లో దిక్కులు పిక్కటిలేలా గణనాధుని నామ క్షోత్రాలు హోరెత్తుతున్నాయి. పొందూరు పట్టణంలోపురవీధుల్లో ప్రతిరోజు పండగ వాతావరణం కనిపిస్తుంది.